RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7382966665

7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 144 శనివారం, మార్చి 22 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## మైక్రో ఇరిగేషన్‌కు

# నిధులు ఇవ్వండి

### ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు

### నాబాదర్డ్ చైర్మన్‌ను కోరిన సిఎం రేవంత్



**హైదరాబాద్,మార్చి21:** మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ చైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడు చెన్నైలో

# జాయింట్ యాక్షన్ కమిటీ భేటీ

### డీలిమిటేషన్‌పై కార్యాచరణపై చర్చ సమావేశానాకి సంబంధించి స్టాలిన్ వీడియో విడుదల



**చెన్నై,మార్చి21:** లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోని భాజపాకు, పలు రాష్ట్రాల ప్రభుత్వాలకు మధ్య వివాదం కొనసాగుతున్న వేళ తమిళనాడు సిఎం స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో అఖిలపక్ష నేతల భేటీని ఏర్పాటు చేశారు. దీనిపై చర్చించేందుకు పలు రాష్ట్రాల నాయకులతో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముందు స్టాలిన్ ఓ వీడియోను విడుదల చేశారు. అందులో జనాభా ప్రాతిపదికన విభజన జరిగితే రాష్ట్రాల హక్కులకు భంగం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ వీడియోను పంచు కున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ- సమావేశానికి హాజరువుతున్న ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ , కేరళ, కర్ణాటక, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ నాయకులకు నా హృదయపూర్వక స్వాగతం. మార్చి 5న జరిగిన అఖిలపక్ష సమావేశం ఒక మైలురాయి. 2026 ఏడాదిలో జరిగే పునర్విభజన జనాభా ప్రాతిపదికన జరిగితే పార్లమెంటులో మన ప్రాతినిధ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ఇది కేవలం ఎంపీల సంఖ్య గురించి మాత్రమే కాదు.. రాష్ట్ర హక్కుల భంగం గురించి. అందుకే దీనిపై భాజపా తప్ప మిగిలిన పార్టీలన్నీ ఏకమయ్యాయి. తమిళనాడులోని 58 పార్టీలు సైతం విభేదాలను పక్కనపెట్టి సముచితమైన పునర్విభజనకు ఒక్కటయ్యాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజనను తొలుత తమిళనాడు వ్యతిరేకించింది. దీనికి అన్ని రాష్ట్రాలు చేతులు కలపడంతో ప్రస్తుతం ఇది ఒక జాతీయ ఉద్యమంగా మారింది' అని స్టాలిన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా శనివారం జరిగే సమావేశం దేశ భవిష్యత్తును రూపొందించే ఉద్యమానికి నాంది అని ఆయన అభివర్ణించారు. ఈనెల 5న స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరిగింది. అందులో పునర్విభజనను ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నట్లు అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. పార్లమెంటు సభ్యుల సంఖ్యను పెంచే పక్షంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా ఇరు సభల్లో రాష్ట్రాల మధ్య ప్రస్తుతమున్న నిష్పత్తి మేరకు నియోజకవర్గాల సంఖ్యను పెంచడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

## బొగ్గు ఉత్పత్తిలో

# గణనీయమైన ప్రగతి

### వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్ ఇంధనశక్తిలో స్వాలంబనకు నిదర్శనమన్న మోడీ



**న్యూఢిల్లీ,మార్చి21:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 2023-24 సంవత్సరంలో 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు. '100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం. ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక' అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబి స్తోందని మోడీ తెలిపారు. ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌పై ప్రధాని మోడీ ఆ వ్యాఖ్య చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతాయుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు.

## ఉగాది నుంచి

# తెల్లరేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం



**హైదరాబాద్,మార్చి21:** రాష్ట్రంలోని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు.

మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటం పల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది.

## ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

**హైదరాబాద్,మార్చి21:** రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది మొత్తం 11,547 పాఠశాలల నుంచి 5.09 లక్షల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,650 సెంటర్లు ఏర్పాటుచేశారు.

## లండన్‌లో ఎన్నారైలతో

# చిరు భేటీ



**హైదరాబాద్,మార్చి21:** మెగాస్టార్ చిరంజీవికి మరో అరుదైన పురస్కారం లభించిన సంగతి తెలిసిందే. ప్రఖ్యాత లండన్ బ్రిడ్జ్ ఇండియా సంస్థ మెగాస్టార్ కు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించింది. అంతే కాకుండా యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్‌లో అక్కడి ఎంపీలు మినిస్టర్లు, ఇతర ఎన్నారైలు చిరంజీవిని సత్కరించారు. ఈ సందర్భంగా చిరంజీవి లండన్ లో ఉన్న తెలుగు వారితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. 'మీతో మాట్లాడుతుంటే నా కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నట్టే ఉంది. మీరంతా ఎప్పుడో ఒక టైమ్ లో నా సినిమాలను లేదా పాటలను విని స్పందించే ఉంటారు. మీ మాటలు నా దాకా చేరుతూనే ఉన్నాయి. ప్రపంచంలో ఉన్న తెలుగు వాళ్లతో కలవాలని ఎప్పుడూ ఎదురు చూస్తుంటాను' అన్నారు. మీరందరూ నా అన్నదమ్ములు, అక్కాతమ్ముళ్ల లాంటి వారు. మీ అందరి ఇంటికి వచ్చి నా చెల్లెమ్మల చేతి వంటలు తినాలని ఉంది. ఆ అవకాశం ఎప్పుడు వస్తుందో తెలియదు. కచ్చితంగా ఆ అవకాశం త్వరలోనే రావాలని మనస్పూర్తిగా కోరుకుంటు-న్నాను. నాకు భేషజాలాలు లేవు. నేను సినిమాల్లో అనుకున్న స్థాయికి వచ్చాను. నా తమ్ముడు పవన్ కల్యాణ్ రాజకీయాల్లో నా ఆశలను కొనసాగిస్తున్నాడు. అతనికి మనందరి ప్రేమ అవసరం ఉంది. మరిన్ని విజయాలు సాధించాలని మనస్పూర్తిగా కోరుకుందాం' అంటూ చిరంజీవి చెప్పుకొచ్చారు. గత రెండు రోజులుగా చిరంజీవి యుకెలో పర్యటిస్తుండగా, తెలుగు వారితో, ఫ్యాన్స్‌తో ముచ్చటిస్తూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు.

## రాజకీయ లబ్ధికోసమే

# హిందీ వివాదం

**హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు**
**తమిళంలో మెడికల్ , ఇంజనీరింగ్ విద్య మాలక్ష్యం**
**కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి**
**ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు**
**రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి**



**న్యూఢిల్లీ,మార్చి21:** రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజీనీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తున్నాయి.

## తెలంగాణలో

# వడగళ్ల వానలు

**హైదరాబాద్,మార్చి21:** తెలంగాణలోని పలు చోట్ల ఉరుములు మెరుపులు, వడగళ్లతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం కొన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా వేసింది. కాకపోతే, ఈదురు గాలులు మాత్రం గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉండడంతో పాటు- క్రమంగా పెరిగే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇకపోతే ఎండలు మండిపోతున్న వేళ తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షం అకాల కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్‌లలో పలుచోట్ల వర్షం కురవగా.. మరికొన్నిచోట్ల వడగళ్లతో పడిన వానలకు పంటలు దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లిలోని వాడి గ్రామంలో వడగళ్ల వానకు వరిధాన్యం నేలరాలింది. మెదక్ పట్టణంలోని జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగు పడింది.




దీంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసమైంది. ఆ సమయంలో మనుషులు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. కరీంనగర్‌లోని చొప్పదండి మార్కెట్లో మొక్కజొన్న తడిసిపోయింది. మెదక్ పట్టణం, మెదక్, పాపన్నపేట మండలాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మామిడికాయలు నేలారాలాయి. సిద్ధిపేట జిల్లాలో దుబ్బాక, మిర్దొడ్డి, తొగుట మండలాల్లో వర్షం కురిసింది.

## తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్

### సైబర్ సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ వెల్లడి

**హైదరాబాద్,మార్చి21:** తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేశారు. బెట్టింగ్ యాప్స్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యపై సరైన క్లారిటీ లేదని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ అన్నారు. 2017 గేమింగ్ యాక్ట్ ప్రకారం తెలంగాణాలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్ అయింది.. మొత్తం 108 ఇల్లీగల్ యూఆర్ఎస్‌లను బ్లాక్ చేశాం.. చైనీస్ యూఆర్ఎల్‌లను ఫాలో కాకుండా అనేక ఇల్లీగల్ పంపుతున్నారు.. ప్రజలకు తమ మొబైల్స్ ద్వారా వచ్చే పాప్ అప్స్ పైనా సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేస్తే వాటిని బ్లాక్ చేస్తామన్నారు. వేరు వేరు ప్రాంతల నుంచి ఫేక్ జీపీఎస్ ద్వారా జీయో ఫెన్సింగ్ యాక్సెస్ జరుగుతుంది.. స్కిల్ గేమింగ్ అని చెప్పే మాటలు అబద్దం.. గేమింగ్ ద్వారా నష్టపోయిన ఒక్క గెమింగ్ కంపెనీ లేదని పేర్కొన్నారు. అయితే, గేమింగ్ కంపెనీ ఏర్పాటు-చేసిన సాఫ్ట్ వేర్ వారు పన్నిన పన్నాగం మాత్రమే.. స్కిల్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలి అని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ సూచించారు.

# సత్తుపల్లి జామే మసీదులో రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఇచ్చిన సండ్ర





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 21:**సత్తుపల్లి జమే మసీద్ (పెద్ద మసీదు) లో శుక్రవారాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. గత 15 సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సండ్ర ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయటం ఆనవాయితీగా వస్తుంది ఇందులో భాగంగా శుక్రవారం సత్తుపల్లి పట్టణం లోని జమే మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు .ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ కఠోర ఉపవాస దీక్షలు చేసి సాయంత్రం వేళలో ఉపవాసం విడిచే ఇఫ్తార్ ఏర్పాటు చేసే అవకాశం ఆ భగవంతుడు తనకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు అదే విధంగా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరికీ అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు వీరితో పాటు కొత్తూరు ఉమామహేశ్వరరావు,మల్లూరు అంకమరాజు, చాంద్ పాషా , అద్దంకి అనిల్,బి ఆర్ ఎస్ పార్టీ సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, వల్లభనేని పవన్, గాదే సురేష్, పర్వతనేని వేణు, జమే మసీద్ కమిటీ సదర్ నాయబ్ రసూల్, న్యాయవాది అబ్దుల్‌బాషా సలీం మాస్టారు,మిద్దె శ్రీను పాల్గొన్నారు..

# రజకులకు దేశమంతా ఒకే రిజర్వేషన్ వర్తింపజేయాలి

**రజకుల సమస్యలపై మండలి లో చర్చించాలని మల్లన్నను కోరిన కొలిపాక లక్ష్మణ్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:** రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశాన్ని మండలిలో మాట్లాడాలని తీన్మార్ మల్లన్న కోరిన రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్, శుక్రవారం హైదరాబాదులోని ఉప్పల్ క్యూ న్యూస్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసిన రజక రిజర్వేషన్ సమితి తెలంగాణ కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా తీన్మార్ మల్లన్న కలుసుకొని మెమరాండం అంద జేశారు. అనంతరం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక మాట్లాడుతూ తెలంగాణలో రజకులు బాగా వెనుకబడి ఉన్నారని ఆర్థికంగా చాలా బలహీనంగా ఉన్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేసే రజకుల కు విభిన్న రిజర్వేషన్లు ఉండడం రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అసమానతలు ఏర్పడుతున్నాయని దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ కల్పించి తెలంగాణ రాష్ట్రంలోని రజకులకు న్యాయం చేసే విధంగా శాసనమండలిలో రజకుల తరఫున గళం విప్పాలని తీన్మార్ మల్లన్నకు వినతి పత్రం సమర్పించిన కొలిపాక లక్ష్మణ్ తదితరులుఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చాగంటి వెంకటేష్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు, కాప్రా మండల అధ్యక్షులు పలాస సాయికుమార్, పోచంపల్లి మండల అధ్యక్షులు అమనగంటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలతో రాపోలు నవీన్





**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎక్కడ సిఎం**
**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం రైతు కూలీలు ఎదురుచూపు**
**ఎలాంటి మెలికలు పెట్టకుండా అందరికీ అందించాలి**
**ఉపాధి హామీ కూలీల బాధలు వింటున్న బిఆర్ఎస్ నేత రాపోలు నవీన్ కుమార్**

**మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:**స్థానిక నేరేడుచర్ల మండల కేంద్రం జానల్ దీన్న గ్రామ పంచాయతీ పరిది లో శుక్రవారం నాడు ఉపాధి హామీ కింద పనిచేస్తున్న కూలీల ప్రదేశానికి వెళ్లి వాళ్ళని పరామర్శించిన అనంతరం బిర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లా డుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం రైతు కూలీలు ఎదురుచూస్తున్నారు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి పన్నెండు వేల రూపాయల చొప్పున ఇస్తామని ప్రకటించింది.పథకాన్ని ఆరంభిం చి నెలలు గడుస్తున్నప్పటికీ ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవ దంతో రైతు కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని అంతే కాకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించడంలో ఎలాంటి మెలికలు పెట్టకుండా అందరికీ అందించాలని ఎన్నికల సంద ర్భంగా భూమిలేని కూలీలకు ఆత్మీయ భరోసా కింద సంవత్స రానికి 12 వేల రూపాయలు అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు అందరికీ ఆత్మీయ భరోసా అందేలా చర్యలు తీసుకోవాలని, వ్యవ సాయం యాంత్రీకరణ అయిన నేపథ్యంలో అనేకమంది వ్యవ సాయ కూలీలు గ్రామాల్లో ఉపాధి దొరకక, అలాగే పిల్లల చదువు ల నిమిత్తం దగ్గరలో ఉన్న పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి స్లమ్ ఏరియాలో నివసిస్తూ అత్యంత దుర్భర జీవితం గడుపుతూ ఆటో డ్రైవర్లుగా హెటలలో సర్వర్లుగా అపార్ట్మెంట్ల ముందు సెక్యూరిటీ గార్డ్ గా జీవనం వెళ్ళదీస్తున్నారని పట్టణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం లేకపోవడం వల్ల వారికి జాబు కార్డులు లేకుండా పోయాయని, కేవలం జాబ్ కార్డులు ఉన్నవారికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని ప్రభుత్వం సూచాయగా నిర్ణయించినట్లు తెలుస్తోందని దానివల్ల పట్టణ ప్రాంతంలో నివాసం ఉంటున్న వ్యవసాయ కూలీలకు తీరని అన్యాయం జరిగే ప్రమాదం ఉన్నదని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు జీలకర్ర రామస్వామి, మాజీ ఎస్ ఏం సీ డైరెక్టర్ రామావత్ అశోక్ నాయక్ సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు లంకెపల్లి నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# తరచూ రెడ్ వైన్‌ను తాగితే ఇన్ని లాభాలు ఉన్నాయా.. ఆశ్చర్యపోతారు..!



మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం అన్న విషయం అందరికీ తెలిసిందే. అయినప్పటికీ చాలా మంది మద్యం సేవిస్తుంటారు. కొందరు రోజూ మద్యాన్ని ఉద్యమంలా సేవిస్తుంటారు. అయితే అతి సర్వత్రా వర్జయేత్ అన్నట్లుగా.. ఎందులోనూ అతి పనికి రాదు. మోతాదులోనే ఉండాలి. అలాగే మద్యానికి కూడా ఈ సూత్రం వర్తిస్తుంది. మోతాదులో మద్యం సేవిస్తే ఆరోగ్యానికి హాని కలగదని డాక్టర్లు సైతం చెబుతుంటారు. అయితే మద్యంలో రెడ్ వైన్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వారు అంటున్నారు. అప్పుడప్పుడు 1 లేదా 2 పెగ్గుల రెడ్ వైన్ సేవిస్తే అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు. రెడ్ వైన్ గుండెకు ఎంతో మేలు చేస్తుంది. రెడ్ వైన్‌ను తరచూ తాగే వారిలో గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని, హార్ట్ ఎటాక్ లేదా స్ట్రోక్స్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది.రెడ్ వైన్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులో రెస్వెరెట్రాల్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది రక్త నాళాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. శరీరంలోని ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్)ను తగ్గిస్తుంది. హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్)ను పెంచుతుంది. దీంతో రక్త నాళాల్లో క్లాట్స్ ఏర్పడకుండా ఉంటాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా గుండెను రక్షించుకోవచ్చు. రెడ్ వైన్ ను తరచూ తాగడం వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయని, రక్త సరఫరా మెరుగు పడుతుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో వెల్లడైంది. రెడ్ వైన్‌ను తాగితే ఎముకలు సైతం ఆరోగ్యంగా ఉంటాయి. ఇందులో ఉండే సిలికాన్ ఎముకలకు ఎంతో మేలు చేస్తుంది. ఎముకల సాంద్రతను పెంచి ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.రెడ్ వైన్‌ను తరచూ తాగే వారిలో డయాబెటిస్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. రెడ్ వైన్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా గ్రహించేలా చేస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. రెడ్ వైన్‌ను తరచూ తాగేవారికి టైప్ 2 డయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. రెడ్ వైన్‌లో మన మెదడుకు మేలు చేసే అనేక సమ్మేళనాలు ఉంటాయి. అందువల్ల ఈ వైన్‌ను తరచూ తాగుతుంటే మెదడు యాక్టివ్‌గా ఉంటుంది. చురుగ్గా పనిచేస్తుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి.రెడ్ వైన్‌లో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించ బడుతుంది. ఫలితంగా చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మ కాంతి పెరుగుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. రెడ్ వైన్‌ను తాగేటప్పుడు ఏవైనా ఆహారాలను తింటే షుగర్ లెవల్స్‌ను నియంత్రించవచ్చు. ఆ ఆహారం తాలూకు గ్లూకోజ్ రక్తంలో నెమ్మదిగా కలుస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ అంతగా పెరగవు. రెడ్ వైన్‌ను తాగడం వల్ల జీర్ణ క్రియ సైతం మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అయితే ఆరోగ్యకరం అయినప్పటికీ మనవాళ్లు దేన్నీ తక్కువగా తీసుకోరు. ఎక్కువగానే తీసుకుంటారు, దీంతో లేని పోని సమస్యలను తెచ్చుకుంటారు. కనుక ఏది తీసుకున్నా మితంగానే తీసుకుంటేనే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. లేదంటే రోగాల బారిన పడతారు.

# ఆల్ ది బెస్ట్



**మన ప్రజాప్రతినిధి /మక్తల్ మార్చ్ 21:**నారాయణ పేట జిల్లా మక్తల్ మండలంలో పదవ తరగతి పరీక్షలు నేడు ప్రారంభం ఉన్న నేపథ్యంలో మాజీ సర్పంచ్ రాజు పరీక్షకు వెళ్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు ప్రశాంతంగారాయాలని ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావడాని కి ప్రయత్నించాలని ఆకాంక్షించారు అనంతరం విద్యార్థిని విద్యార్థులు రాజుకు కృతజ్ఞతలు తెలిపారు

# కరెంట్ షాక్ తో యువకుడు మృతి



**మన ప్రజాపతి/మక్తల్ మార్చి 21:** నారాయణ పేట జిల్లా మక్తల్ మండలంలో చందాపూర్ విషాదం చోటుచేసుకుంది ఆ గ్రామానికి చెందిన యువ కుడు కరెంట్ షాక్ కు గురై మృతి చెందారు స్థానికుల వివరాలు ఆ గ్రామానికి చెందిన మహేష్ విద్యుత్ శాఖలో ఒప్పంద కార్మికుడిగా పనిచేస్తు న్నారు పర్మందొడ్డి వెళ్లే దారిలో ఎల్ సి తీసుకొని పనులు చేస్తుండగా ఒక్కసారిగా కరెంట్ సరపర కావడంతో యువకుడి అక్కడికక్కడే మృతి చెందారు యువకుడు మృత్తి తో గ్రామంలో విషాదఛాయల్లు అలుము కున్నాయి.

# కె యు లో వాటర్ ట్యాంకులు అపరిశుభ్రం

**ఇద్దరు విద్యార్థులకు అస్వస్థత**



**మన ప్రజా ప్రతినిధి/ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ లో వాటర్ ట్యాంకులు అపరిశుభ్రంగా ఉన్నాయి. కనీస నిర్వహణ లేకపోవడం తో అధ్వానంగా తయారయ్యారు. ఈ క్రమంలోనే ట్యాంక్ లో బల్లి పడటం ఇది తెలియక రెండు రోజుల క్రితం నీళ్లు తాగిన ఇద్దరు పరిశోధక విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు కలుషితమైన నీరు తాగడం వల్లే విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని సదర్ వైద్యులు పేర్కొనడం గమనార్హం కేర్ టెకెర్ హాస్టల్ డైరెక్టర్ నిర్లక్ష్యంగా ఉండడం పట్టించు కోకపోవడం వల్లే హాస్టల్ పైన ఓవర్ హెడ్ ట్యాంకులు అపరిశుభ్రంగా మారిపోయాయి. నెలలు, ఏళ్లు గడిచిన ఆ వాటర్ ట్యాంకులను శుభ్రం చేయడం లేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ట్యాంకులు శుభ్రం చేయించి నిర్లక్ష్యంగా ఉన్న కేర్ టేకర్ హాస్టల్ డైరెక్టర్ల పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల డిమాండ్ చేశారు.

# నియామక పత్రం అందజేత



**మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయం కమిటీ నియామక పత్రాన్ని ఈ. వో కొండారెడ్డి శుక్రవారం అభ్యర్థులకు అందించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ గారి ఆదేశానుసారం దేవాలయ చైర్మన్ ఎల్లంశెట్టి మంగులు మరియు ఇతర సభ్యుల ఎన్నిక జరిగినట్టుగా ఆయన తెలిపారు. మొదట దేవాలయంలో పూజలు జరిపి తదనంతరం ఎంపికైనా సభ్యులకు పత్రాలను అందించారు. ఇట్టి సభ్యులు సంవత్సర కాలం పాటు వీరు ఆ పదవిలో కొనసాగుతారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ఎం. దామోదరా చార్యులు, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, గ్రామ పెద్దలు రాఘవయ్య, ఈడ్పుగంటి వెంకటేశ్వర్లు, కాసర్ల వెంకటేశ్వర్లు, వెంకన్న మొదలగువారు పాల్గొన్నారు.

# పర్పుల్ రంగు క్యాబేజీ.. దీన్ని ఎప్పుడైనా తిన్నారా..? కనిపిస్తే విడిచిపెట్టకుండా తెచ్చి తినండి..!

క్యాబేజీని మనం తరచూ వండుకుని తింటుంటాం. క్యాబేజీ, కాలిఫ్లవర్ ఇవి ఒకే వర్గానికి చెందిన కూరగాయలు. థైరాయిడ్ సమస్య ఉన్నవారు వీటిని తినకూడదు. కానీ ఇతరులు ఎవరైనా సరే క్యాబేజీని నిరభ్యంతరంగా తినవచ్చు. క్యాబేజీలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అయితే మనకు క్యాబేజీ పలు రకాల రంగుల్లో లభిస్తుంది. మనం ఎక్కువగా ఆకుపచ్చ రంగు క్యాబేజీని తింటుంటాం. కానీ పర్పుల్ రంగు క్యాబేజీ ఇంకా శ్రేష్టమైనదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పర్పుల్ రంగు క్యాబేజీని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలు లభించడంతోపాటు ఆరోగ్యంగా ఉంటారని, వ్యాధులు దరి చేరకుండా ఉంటాయని చెబుతున్నారు.పర్పుల్ కలర్‌లో ఉండే క్యాబేజీలో అనేక విటమిన్లు ఉంటాయి. ఈ క్యాబేజీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు చర్మాన్ని సంరక్షిస్తుంది. శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి విటమిన్ సి సహాయ పడుతుంది. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. పర్పుల్ కలర్ క్యాబేజీలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది ఎముకలకు బలాన్నిస్తుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం అవకుండా సురక్షితంగా ఉండవచ్చు.

# పుట్టెడు దుఃఖంతో పరీక్షా

## తండ్రి మరణం, విద్యార్థిని అపెండెక్స్ ఆపరేషన్ తో 'పది'పరీక్షకు



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 21:**తండ్రి మరణించిన, విద్యార్థినికి అపెండెక్స్ ఆపరేషన్ జరిగిన ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలనే దిశగా..ఎన్ని అవరోధా లు వచ్చినా పరీక్ష ప్రయాణం మాత్రం ఆపని ఆ విద్యార్థి, విద్యార్థిని తీరుపై పలువురు ప్రశంసలు కురిపిస్తు న్నారు..ఏడాదంతా చదివి తీరా పరీక్ష రాసే సమయానికి అనుకోని సంఘ టనలో తండ్రి రోడ్డు ప్రమాదం, విద్యార్థినికి రెండు రోజుల క్రితం అపెండెక్స్ ఆపరేషన్ జరిగిన సంఘటన చేగుంట మండల్ చందాయిపేట్ గ్రామం ప్రభుత్వ పాఠశాలలోలో చదువుకునే విష్ణువర్ధన్ రెడ్డి,హాలవత్ మమత అనే ఇద్దరు విద్యార్థులు, ఒక్కరూ చందాయిపెట్ ప్రభుత్వఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం పరీక్ష రాయగా, ఇంకొకరు మక్కారాజ్ పెట్ ప్రభుత్వ పాఠశాల వద్ద 'పది' పరీక్షకు హాజరయ్యారు మమతకు నొప్పులతో, అలసటగా ఉన్నప్పటికీ ఆ విద్యార్థి పరీక్ష రాసేందుకు ఆసక్తి చూపటం పట్ల, విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి నిన్న రాత్రి ఇందుప్రియల్ పెట్రోల్ బంక్ దగ్గర గుంతలో పడి మృతి చెందారు, ఇతను తండ్రికి కొరివి పెట్టాల్సిన అవసరం ఉన్నప్పటికీ తను ఇన్ని సంవత్సరాలు కష్టపడ్డ చదువుకి,మొదటి ప్రాధాన్యత ఇవ్వడం పట్ల,ప్రధానోపాధ్యాయుల శ్రీ కిషన్,ఉపాధ్యాయు బృందం వీరికి సర్వత్ర హర్షం వ్యక్తం చేసారు

# ఆర్థిక సాయం అందించిన మాజి ఎంపీపీ మసుల శ్రీనివాస్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 21:**చేగుంట పట్టణానికి చెందిన మేజర్ గ్రామపంచాయతీ సపాయి కార్మికుడు ఎర్ర రమేష్ (32) అనారోగ్యంతో మరణించాడు, విషయం తెలుసుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కిలోల బియ్యం అందచేసిన చేగుంట మాజీ ఎంపీపీ మసుల శ్రీనివాస్, ఈ కార్యక్రమంలో ముత్యాలు, అమర్నాథ్ , జనార్ధన్ గౌడ్, శ్రీను, రవి, తదితరులు పాల్గొన్నారు.

# శివలింగాన్ని సూర్య కిరణాలు

## బంగారు వర్ణంలోకి మారిన నాగేశ్వరుడు



**చేబ్రోలు, మార్చి 21 (మన ప్రజాప్రతినిధి)** :గుంటూరు,జిల్లా చేబ్రోలు శ్రీ గంగా పార్వతి సమేత నాగేశ్వర స్వామి దేవాల యంలో శుక్రవారం అరుదైన దృశ్యం చోటు చేసుకుంది. ఉషోదయ కిరణాలు రాజగోపు రం దాటుకొని గర్భగుడిలోకి ప్రవేశించి నేరుగా శివలింగాన్ని తాకాయి. దీంతో శివలింగం అప్పటి వరకు ఉన్న వర్ణం మార్పు చెంది ఒక్కసారిగా మేలిమి బంగారు కాంతులతో గర్భగుడిలో వెలుగును విరజి మ్మింది.ఇ అరుదైన దృశ్యం కొద్ది నిమిషాలే ఉన్నప్పటికీ చూసే కన్నులకు కనువిందు చేసింది. ఎంతో అరుదుగా జరిగే ఈ దృశ్యం శ్రీ నాగేశ్వరుని మహిమగా స్థానిక భక్తులు, వేద పండితులు భావించారు.సూర్య కిరణాల తాకిడితో పసిడి వర్ణంలోకి మార్పు చెందిన శివలింగాన్ని భక్తులు చూస్తూ ఉప్పొంగిన భక్తిపారవశ్యంతో ఓం నమః శివాయ ఓం నమఃశివాయ అని శివ పంచాక్షరి నామాన్ని భక్తులు పలికారు.

# నర్సారెడ్డికి ఘన స్వాగతం పలికిన శ్రీనివాస్ రెడ్డి





**మన ప్రతినిధి కొండపాక/కుకునూరు పల్లి మండల్** :గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ పోరుబాట కార్యక్రమం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం నుంచి రాజభవన్ వరకు పాద యాత్ర భారీ ఎత్తున గురువారం ప్రారంబ మైంది, కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు కుకునూరు పల్లెకు చేరుకున్న నర్సారెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు కుక్కునూరు పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరుపాక శ్రీనివాసరెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొండపాక, కుక్కునూరు పల్లి వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# "ముంతాజ్" హొటల్ నిర్మాణం రద్దు శుభ పరిణామం!

## సీఎం చంద్రబాబు ప్రకటన దైవానుగ్రహం... బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి

**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా:**తిరుమల శ్రీవారి పాదాల చెంత అలిపిరి జూపార్క్ మార్గంలో శేషాచలం కొండలను ఆనుకొని దేవలోక్,ముంతాజ్ హొటల్ లాంటి ప్రైవేట్ సంస్థలకు గతంలో కేటాయించిన సుమారు 30 ఎకరాల స్థలాన్ని రద్దు చేస్తున్నట్లు తిరుమల శ్రీవారి సన్నిధిలో ఏపీ సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం దైవానుగ్రహం,శుభ పరిణామం అన్నారు! ముంతాజ్ హొటల్ నిర్మాణానికి తిరుపతి నగరపాలక సంస్థ,తుడా,స్థానిక పంచాయతీ అధికారులు ఇచ్చిన అనుమతుల ను వెంటనే రద్దు చేయాలన్నారు!తిరుమల శ్రీవారి శేషాచలం కొండలను ఆనుకుని ఎటువంటి ప్రైవేటు నిర్మాణాలు, కట్టడాలు



చేపట్టకూడదని టిటిడి ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ బి ఆర్ నాయుడు గారి అధ్యక్షతన వెంటనే తీర్మానం చేసి ప్రభుత్వ అనుమతి పొందాలన్నారు! టిటిడి ఈవో శ్రీ శ్యామలరావు అడిష నల్ ఈవో శ్రీ వెంకయ్య చౌదరి ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు వెంటనే స్పందించి జూపార్క్ రోడ్డులో ప్రైవేట్ సంస్థలకు కేటాయించిన సుమారు 30 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకొని లాంటి సూచిక బోర్డులను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాల న్నారు!తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల రద్దీని భవిష్యత్తు లో అధిగమించేలా 40 సంవత్సరాల ముందస్తు ప్రణాళికలతో భక్తుల వసతి సముదాయాల కోసం జూపార్క్ రోడ్డులో రిజర్వుడ్ స్థలాలను టిటిడి భద్రపరచు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు! తిరుమల శ్రీవారి కోట్లాదిమంది భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఏపీ సీఎం అలిపిరి జూ పార్క్ రోడ్లో ప్రైవేటు నిర్మాణాలకు స్వస్తి పలుకుతూ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు స్వాగతిస్తున్నారని నవీన్ కృతజ్ఞతలు తెలియజేశారు

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ సీఎం చంద్రబాబు







**మనప్రతినిధి//తిరుపతి జిల్లా:**కుటుంబసమేతంగా శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు - మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా స్వామివారి సేవలో సీయంలితిరుమల శ్రీవారి దర్శన అనంతరం మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం కు చేరుకున్నఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతిరుమల,మార్చి 21 : రెండు రోజులు తిరుమల పర్యటనకు సంబంధించి శుక్రవారం ఉదయం 9. 28 గంటలకు తిరుమల శ్రీవారి దర్శన అనం తరం మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంకు చేరు కున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,నారాలోకేష్ మరియు కుటుంబ సభ్యులు..

# పదవ తరగతి పరీక్షల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మన ప్రజా ప్రతినిధి/ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం వరంగల్ నగరం లోని ప్లాటినం జూబ్లీ పాఠశాల, గీసుగొండ మండలం లోని గీసుగొండ జెడ్పి హెచ్ ఎస్, ధర్మారం జిల్లా పరిషత్తు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించి న మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకు న్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందు బాటులో ఉంచాలన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహిం




చాలని అన్నారు.సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు,వాచీలు, కాలిక్యులేటర్లు అనుమతిం చొద్దని తెలిపారు.పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన తదుపరి తర్వాతనే అనుమతించాలని తెలిపారు. పరీక్షా పత్రాలు,జవాబుపత్రాల రవాణలో పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు.ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. మొదటి రోజు నిర్వహించిన పదవ తరగతి పరీక్షకు 9238 మంది విద్యార్థులకు గాను 9223 మంది. 99.8 శాతం తో హాజరు, 15 మంది గైర్హాజరు అయినా రనిజిల్లా విద్యశాఖ అధికారి పేర్కొన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ అరుణ, చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు ఉన్నారు.

# కిట్స్ వరంగల్ సి యస్ ఈ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీధర్ గుజ్జేటి కి డాక్టరేట్

**మన ప్రజా ప్రతినిధి/ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వరంగల్ లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (కిట్స్‌డబ్ల్యు), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సి యస్ ఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెస ర్ గా పని చేస్తున్న శ్రీధర్ గుజ్జేటికి చెన్నైలోని డీమ్డ్-టు-బి యూనివర్సిటీ, భారత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ద్వారా పిహెచ్‌డి డిగ్రీ ప్రదానం చేయబడిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. శ్రీధర్ గుజ్జేటి "ఆప్టిమైజ్డ్ బ్యాక్‌గ్రౌండ్ సబ్‌ట్రాక్షన్ ఫర్ హై-పెర్ఫార్మెన్స్ వీడియో టెక్స్ట్ డిటెక్షన్" అనే అంశంపై తన పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించారని అన్నారు. చెన్నైలోని డీమ్డ్-టు-బి యూనివర్సిటీ లోని భారత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం యొక్క అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి సెల్వప్రియ సమర్ధ పర్యవేక్షణలో తన పరిశోధన ను విజయ వంతంగా పూర్తి చేశారు. అతని పరిశోధన పని వీడియో సీక్వెన్స్ లలో టెక్స్ట్ డిటెక్షన్ యొక్క ఖచ్చితత్వం మరియు సామర్థ్యాన్ని పెంచడానికి నేపథ్య వ్యవకలన పద్ధతులను మెరుగు పరచడానికి



వర్తిస్తుంది. ఈ అద్భుతమైన పరిశోధన డైనమిక్ వీడియోస్ నుంచి టెక్స్ట్ నేపథ్యాలను నిర్వహించడం మరియు సవాలుతో కూడిన వాతావరణా లలో మెరుగైన టెక్స్ట్ వెలికి తీత కోసం రియల్ టైమ్ ప్రాసెసింగ్ ను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతే కాకుండా పరిశోధన ప్రయాణంలో శ్రీధర్ ప్రఖ్యాత అంతర్జాతీయ జర్నల్స్‌లో 4 సాంకేతిక పత్రాలను ప్రచురించారు అని సగర్వంగా తెలిపారు.ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యం యల్ ఏ కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి సంయుక్తంగా కంప్యూటర్ టెక్నాలజీ పరిశోధన రంగంలో సమాజానికి అవసరమైన పరిశోధనలు చేస్తున్నందుకు శ్రీధర్ గుజ్జేటిని శుభాకాంక్షలతో అభినందించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, ప్రొఫెసర్ మరియు సిఎస్ఇ విభాగం అధిపతి, డాక్టర్ పి. నిరంజన్, వివిధ విభాగాల డీన్ లు అండ్ విభాగాధిపతులు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి. ప్రభాకరా చారి, అధ్యాపకులు మరియు సిబ్బంది పిహెచ్‌డి నీ పొందడం పట్ల శ్రీధర్ గుజ్జేటి ని అభినందించి శు భాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

# 10 వ తరగతి పరీక్షా కేంద్రాలు పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్





**మన ప్రజా ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా ఎస్పీ కార్యాలయం శు క్రవారం రోజు నుండి జరుగుతున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ శుక్రవారం రోజు జిల్లా కేంద్రంలో పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ పాటశాల జెడ్పి బాలికలు, నెంబర్.2, అంజిలి స్కూల్ ల నందు కేంద్రాలు సందర్శించి పరీక్షా సరళి పరిశీలించారు. పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం అన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సమర్ధంగా నియంత్రించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు.విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని, ఎవ్వరూ కూడా అవకతవకలకు పాల్పడవద్దని కోరారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు రావాలని అన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు అన్నారు.ఎస్పితో పాటుపట్టణ ఎస్సై ప్రవీణ్, బందోబస్తు సిబ్బంది ఉన్నారు

# మృత్యువుతో పోరాడి అసువులు బాసిన అంగన్వాడి టీచర్ శ్రీవాణి..



**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:**గత సోమవారం విజయవాడలో శ్రీవాణికి బ్రెయిన్ స్ట్రోక్ 10 రోజులుగా విజయవాడ, తిరుపతిలో వెంటిలేటర్ పై చికిత్స బుధవారం తిరుపతిలో చికిత్స పొందుతూ మృతి పిచ్చాటూరు అంగన్వాడి టీచర్ శ్రీవాణి మృత్యువుతో పోరాడి బుధవారం అసువులు బాసింది.వివరాలు ఇలా.. ఈ నెల 10న సోమవారం రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు విజయవాడ లో ధర్నా నిమిత్తం వెళ్లిన శ్రీవాణి బ్రెయిన్ స్ట్రోక్ కు గురై కోమా లోకి చేరుకొని ఆసుపత్రి పాలైన సంఘటన తెలిసిందే.ఈ క్రమంలో కొన్నాళ్లు విజయవాడ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది తదనంతరం తిరుపతి స్విమ్స్ కు తరలించి చికిత్స చేస్తూ వచ్చారు.విషయ తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్వయంగా విజయవాడ లోని శ్రీవాణి చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి, ఆమెకు మెరుగైన చికిత్స అందించాలని ఏకంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ద్వారా డాక్టర్ లకు ఫోన్ చేయించారు.అయితే గత పది రోజులుగా శ్రీవాణి శరీరం వైద్యానికి స్పందించక పోవడంతో పాటు బుధవారం ఆమె తుది శ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆమె మృతికి ఎమ్మెల్యే దిగ్భ్రాంతి ఎప్పుడు చురుగ్గా ఉండే శ్రీవాణి మృతి పట్ల ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.దాదాపు 10 రోజుల పాటు ఆమె మృత్యువుతో పోరాడి ఓడిపోవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఎమ్మెల్యే అన్నారు.ఆమెకు ప్రభుత్వ పరంగా రావాల్సిన రాయితీలు, ప్రోత్సాహకాలు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.శ్రీవాణి భర్త లక్ష్మీపతి రాజు(చిన్న)తో పాటు ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.శ్రీవాణి అంగన్వాడి టీచర్ ఉద్యోగంతో పాటు స్థానికంగా ఉన్న చుట్టుప్రక్కల గ్రామాల్లో చిన్న పిల్లలకు రాత్రి వేళల్లో పండరి భజన నేర్పడం అలవాటుగా ఉండేది. ఈ నేపథ్యంలో శ్రీవాణి హఠాన్మరణం పట్ల ఆమె వద్ద భజన నేర్చుకున్న చిన్నారులు, తల్లిదండ్రులు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలాగే అంగన్వాడికి తోటి టీచర్లు, హెల్పర్లు, అధికారులు శ్రీవారి మృతికి సంతాపాన్ని తెలిపారు.

# అంగన్వాడి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**సిపిఐ ధనుంజయ నాయుడు డిమాండ్**



**నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ మరియు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు శుక్రవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు డి లింగ నాయక్ తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... రాష్ట్రంలో అంగన్వాడి ఆశా వర్కర్ల వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఇన్సూరెన్స్, విఆర్ఎస్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి అనేక సమస్యలతో నానా అవస్థలకు గురవుతున్నారని, తెలంగాణలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న అంగన్వాడీ ఆశలన్ని ఒక్కొక్కటిగా ఆవిరి అవుతున్నాయని, విద్యా విధానంలో కేంద్ర ప్రభుత్వం అడుగుజాడల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నడవడం బాధాకరమని ఆయన అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఐసిడిఎస్ పథకాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుందని అందులో భాగంగానే జాతీయ విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని పీఎం శ్రీ పథకాన్ని రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలలో శ్రీకారం చుట్టిందని, మొబైల్ అంగన్వాడి పేరుతో కొత్త విధానాన్ని తెస్తుందని దీనివల్ల స్లమ్ ఏరియాలో ఉన్న పేదపిల్లలకు అంగన్వాడి సేవలకు దూరం అవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వారికి రావాల్సిన 10 నెల ల వేతనాలు తక్షణమే చెల్లించాలని ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేదనం 18 వేలతో పాటు టార్గెట్ లాంటి సమస్యలపై ఉద్యమాలు చేస్తున్నారని దీనితో రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి పరిష్కారానికి ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసి ఆ ప్రతిపాదన ఆధారంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించినప్పటికీ ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన విషయాలను మరచి పోరాదని ఆయన హితవు పలిచారు

# ప్రెస్ క్లబ్ సభ్యుని మాతృమూర్తి మృతి

**పరామర్శించి ఆర్థిక సాయం అందించిన ప్రెస్ క్లబ్ సభ్యులు**
**ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్.**



**మనప్రజాప్రతినిధి/రాజన్నసిరిసిల్ల తేది:21,మార్చ్:**వేములవాడ పట్టణం లోని టీయూడబ్ల్యూజే హెచ్ (143 ) ప్రెస్ క్లబ్ సభ్యుడు బండి హరీష్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం వారి కుటుంబాన్ని టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ప్రెస్ క్లబ్ సభ్యులకి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ యూనియన్ సభ్యుడు హరీష్ మాతృమూర్తి మృతి చెందడం చాలా బాధాకరమని, యూనియన్ తరపున అతనికి అన్ని విధాల అండగా ఉంటామని,ప్రస్తుతం ప్రెస్ క్లబ్ తరఫున ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్‌క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నర్సయ్య,ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, ఆర్గనైజింగ్ సెక్ర టరీ ఒరగంటి విష్ణు,ప్రచార కార్యదర్శి డెబ్బేట ప్రవీణ్ , సోహైల్, రియాజ్ శ్యామ్ మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది

**మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత చేర్యాల సిఐ శ్రీను**



**మనప్రజాప్రతినిధి//చేర్యాల:**జిల్లా గ్రామీణ అభివృద్ధి సిద్దిపేట మానవ అభివృద్ధి విభాగం స్త్రీ నిధి మండల సమైక్య ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా లైంగిక వ్యాపారం సైబర్ ఆధారిత అక్రమ రవాణా తదితర అంశాలపై విసిఏ మరియు వీసీలకు శ్రీనిధి యం ఎస్ కార్యాలయం చేర్యాలలో (సెర్ప్ ఆఫీస్ చేర్యాల) ఒకరోజు శిక్షణ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా విచ్చేసిన చేర్యాల సీఐ శ్రీను ఈ సందర్భంగా మాట్లాడుతూ హ్యూమన్ ట్రాఫికింగ్, సోషల్ మీడియా ఆన్లైన్ బెట్టింగ్, సైబర్ క్రైమ్స్, రోడ్డు ప్రమాదాలు తదితర అంశాల గురించి తెలియపరచి, పిల్లల యొక్క బాధ్యత ముఖ్యంగా తల్లిదండ్రులపై ఉంటుందని తల్లిదండ్రులు పిల్లలు ఏం చేస్తున్నారో గమనించాలని సూచించారు, మరియు సోషల్ మీడియా, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రవర్తనను తల్లిదండ్రులు ప్రతిరోజు గమనిస్తూ ఈ తరం యువకులపై సోషల్ మీడియా ప్రభావం బాగా ఉందని అందులో మంచిని స్వీకరించే విధంగా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చేర్యాల మండల్ ఏపిఎం వి. ప్రకాష్, సుజాత, యం ఎస్ ప్రెసిడెంట్, సిసిఎస్ యం ఎస్ సిబ్బంది, విఒ ప్రెసిడెంట్, మరియు విసిఏఎస్ పాల్గొన్నారు.

# బోరు బావుల నుండి కలుషిత నీరు





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 21:** పరిశ్రమల నుండి వెలబడుతున్న వ్యర్థము, కాలుష్యం వల్ల బోరు బావుల నుండి కలుషితమైన నీరు రావడం జరుగుతుంది, వివరాలకు వెళితే చేగుంట మండలం వడియారం గ్రామ శివారులో ఉన్న ఏపియల్ అపోలో పరిశ్రమ నుండి వెలువడుతున్న వ్యర్థ కెమికల్స్ ను పరిశ్రమ వారు అండర్ గ్రౌండ్ లో బోరు ద్వారా భూమిలోనికి వీడువడం ద్వారా, వడియారం గ్రామం, పరిసర ప్రాంతాల్లో ఉన్న అన్ని బోర్లలో నీరు కలుషితమై వ్యవసాయ బోర్ నుండి కెమికల్ నీళ్లు రావడం జరుగుతుందని అన్నారు, అట్టి బోర్ నుండి వచ్చే నీరుని త్రాగడానికి కూడ ఉపయోగకరంగా లేకుండా,అటు వ్యవసాయానికి ఉపయోగించలేకపోతున్నారు, ఈ నీటి వల్ల బోరు బావులు కింద ఉన్న కొన్ని ఎకరాల వ్యవసాయ భూములు బీటు భూములుగా మారుతున్నాయని అన్నారు, పరిశ్రమలు గ్రామ సమీపంలో ఉండడం వల్ల పరిశ్రమల నుండి వెలబడుతున్నదుర్గంధ పూర్తితమైన వాసన, వ్యర్థాల వల్ల గ్రామంలో,పరిసర ప్రాంతంలో ఉన్న చిన్న పిల్లలు, వృద్ధులు అనేకమైన శ్వాససంబంధిత,వ్యాధులకు గురవుతున్నారని, అన్నారు ,ఇప్పటికైనా పరిశ్రమ పైన కాలుష్య నిర్ధారణ అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులకు లిఖితపూర్వకంగా గ్రామస్తులు మాజీ ఉపసర్పంచ్ గిరి గౌడ్, ఎంపీటీసీ డాక్టర్ రమేష్ లక్ష్మి, బిజెపి దుబ్బాక కన్వీనర్ గోవింద్, రామకృష్ణ, నర్సిములు, బాలయ్య, లక్ష్మి నారాయణ రాసి ఇవ్వడం జరిగింది, గిరి గౌడ్ వడియారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ పరిశ్రమ వల్ల వ్యవసాయదారులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారని వీటి పైన2022 నుండి ఎన్నిసార్లు జిల్లా అధికారులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మరియు జిల్లా పారిశ్రామిక కాలుష్య నియంత్రధికారి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు

# సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

**పంజా అఖిల్ యాదవ్**



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును లబ్ధిదారులైన కొప్పునూరి శివలీల కు 42 వేల 500 రూపాయల వాళ్ళ కుమారునికి శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ దుద్దెడ గ్రామ శాఖ అధ్యక్షుడు పంజ అఖిల్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెక్కు రావడానికి కృషి చేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో దుద్దెడ గ్రామ మాజీ సర్పంచ్ ఆరేపల్లిమహాదేవ్ గౌడ్ కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున మాదిగ, మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజా చిరంజీవి యాదవ్, సీనియర్‌నాయకులు మహమ్మద్ నూరుద్దీన్, బూర్గుల రాజు, గాజుల పార్టీ కార్తీక్,జిగురు యాదగిరి,ఆరేపల్లి శ్రీనివాస్,దయ్యాల యాదగిరి, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు మిద్దె భవాని సురేష్, బూర్గుల కనకారావు, బాకీ రాజశేఖర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో వీడియోలు ప్రస్తుతం వైరల్ చేస్తున్న వారిపై చర్యలు తప్పవు

**వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.**



**మనప్రజాప్రతినిధి/రాజన్నసిరిసిల్లతేదీ,21,మార్చి:**ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వేములవాడ దేవస్థానంలోని దర్గాకు తాళం వేస్తున్నట్లు వస్తున్న వీడియో గతంకి సంబంధించినది కానీ కొంత మంది ఈ మధ్యే జరిగింది అంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియో అవాస్తవం,గతంలో జరిగిన సన్నివేశాన్ని ప్రస్తుతం జరిగినట్టుగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తూ, తప్పుదోవ పట్టిస్తున్నారని,వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పూర్తి సమాచారం తెలుసుకోకుండా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని,ప్రజలు సోషల్ మీడియా వేదికగా వచ్చే అవస్తవాలు నమ్మవద్దని వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కేంద్రం వద్దకు ఆటో సౌకర్యం



**మనప్రజాప్రతినిధి//కొమరవెల్లి:**కొమరవెల్లి మండలంలోని గురువన్నపేట గ్రామానికి చెందిన 29 విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు ఇక్కడి నుండి బస్సు సౌకర్యం లేనందున విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తన దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి వారికి రెండు ఆటోల ద్వారా పరీక్ష కేంద్రాల వద్దకు రవాణా సౌకర్యం కల్పించిన బిఆర్ఎస్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు

# వర్షం పడితే బురదమయం





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చి 22:** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలోని ఎస్జీవోస్ కాలనీలోని గల్లీలో శుక్రవారం నాడు పడ్డ వర్షానికి పూర్తిగా రోడ్లన్నీ బురదతో నిండిపోయినది. ఈ కాలనీలో ప్రతి సంవత్సరము ఎప్పుడు వర్షం పడ్డ ఇదే పరిస్థితి,రోడ్డుపైకి మోరిలోని బురద మొత్తము వచ్చి వాకిట్లో నిలబడి ఉంటది దానిని దాటుకుంటూ, అంటించుకుంటూ, ఇంటిలోనికి పోవడము జరుగుచున్నది. దీనివలన కాలనీ వాసులకు చాలా దుర్గంధం వేదజల్లుతున్నది అని కాలనీ వాసులు వాపోతున్నారు. కాలనీలో అడుగుపెట్టాలంటే భయం వేస్తుంది. వర్షం పడ్డప్పుడు. ఇంటి నుంచి బయటకు రావాలంటే భయపడుతున్న కాలనీ వాసులు, దీనివలన కాలనీలో క్రిములు, కీటకాలు, దోమలు, ఈగలు ఎక్కువగా వస్తున్నాయి. ఈ విషయాన్ని కాలనీవాసులు అధికారులకు, నాయకులకు ఎన్నోసార్లు విన్నవించుకున్న ఏ ఒక్కరూ దీనిని పట్టించుకోలేదు. కాలనీవాసులకు వాపోయారు, ఇప్పటికైనా ఏ ఒక్క అధికారైనా సరే, రాజకీయ నాయకులైనా సరే పట్టించుకోని మా కాలానికి సిసి రోడ్డు, మోరి వసతులు కల్పించగలరని కోరుతున్నారు.